ఈనాడు
బాపట్ల

డీఎంహెచ్‌వో కార్యాలయంలో అవినీతి ఆరోపణలపై విచారణ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఆ శాఖ మంత్రి సత్యకుమార్‌కు కె.రాజేశ్వరి అనే మహిళ ఫిర్యాదు చేసింది. అనారోగ్యంతో చనిపోయిన ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు మంజూరు చేయటానికి డీఎంహెచ్ కార్యాలయలో వైద్యాధికారి రమాదేవి రూ.లక్షన్నర వసూలు చేశారని ఆరోపిస్తూ మంత్రికి చేసిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. కార్యాలయం అవినీతికి కేంద్రంగా మారిందన్నారు. ఫిర్యాదుపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించి అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకురాలు


విచారణ చేస్తున్న ఆర్‌డీ సుచిత్ర, ఏఆర్‌డీ శ్రీనివాసులరెడ్డి

సుచిత్ర, ఉప సంచాలకుడు శ్రీనివాసులరెడ్డి బుధవారం బాపట్ల డీఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి విచారణ చేశారు. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యాధికారి రమాదేవి గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. కార్యాలయ ఉద్యోగులను ఆర్‌డీ విచారించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఓ అధికారి ప్రోత్సాహంతో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఓ ఉద్యోగి సైతం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రాంతీయ సంచాలకురాలిని సంప్రదించగా ప్రస్తుతం మంత్రికి వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామన్నారు. విచారణ పూర్తి సమగ్ర నివేదికను మంత్రి సత్యకుమార్‌కు అందజేస్తామన్నారు.

18న మినీ జాబ్ మేళా

గుంటూరు, న్యూస్‌టుడే: ఈనెల 18న మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు గుజ్జనగుండ్లలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మేళా జరుగుతుందని వెల్లడించారు. ఆసక్తి కలిగిన యువత వివరాలకు 9866822697, 8790790762 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

రాజధాని అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రాజధాని అమరావతి కోసం కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన తెలుగు మహిళలు గ్రామంలో రూ.5 లక్షల విరాళాలు సేకరించారు. రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఆ నగదును డీడీ రూపంలో బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి అందజేశారు. రాజధాని అభివృద్ధి కోసం సహకరించిన మహిళలను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు డీడీని అందిస్తున్న రావినూతల మహిళలు, చిత్రంలో మంత్రి గొట్టిపాటి


మేదరమెట్ల వద్ద కందిచేలో నిలిచిన వర్షపు నీరు


జాతీయ రహదారిపై నీటిలోనే రాకపోకలు


కారంచేడు- పర్చూరు మధ్య పంటపొలాల్లో వరద నీరు ఇలా..

వణికిస్తున్న వాయుగుండం..

భారీ వర్షాలతో తీర ప్రజల్లో ఆందోళన

న్యూస్‌టుడే, బాపట్ల

జే.పంగులూరులో అత్యధికంగా 33.8 మి.మీ. వర్షపాతం నమోదు

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా బుధవారం వర్షాలు కురిశాయి. జే.పంగులూరు మండలంలో అత్యధికంగా 33.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 25 మండలాల్లో 202.5 మి.మీ. వర్షపాతం కురిసింది. మురుగుకాలువలన్నీ నిండుగా ప్రవహిస్తున్నాయి. బాపట్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వాయుగుండం గురువారం తీరం దాటిన తర్వాత భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. చినగంజాం మండలం పెదగంజాం పల్లిపాలెంలో వరద ఉద్ధృతి పెరిగింది. పొంగిపొర్లుతున్న బకింగ్‌హామ్ కాలువ, నాగన్న వాగు, కొంగల వాగును పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నిజాంపట్నం హార్బరులో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక ఎగురవేశారు. మత్స్యకారులు మూడ్రోజులుగా సముద్రంలో చేపల వేటకు దూరంగా ఉన్నారు. నిజాంపట్నం హార్బరు, కృపానగర్, ఈపూరుపాలెం కాలువ, ఓడరేవులో వందల వేట పడవలు నిలిచిపోయాయి.

❖ జిల్లా సరిహద్దుల్లో 216ఏ జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహించింది. నీటిలోనే వాహనాలు రాకపోకలు సాగించాయి. ఎనిమిది తీర ప్రాంత మండలాలు,


నిజాంపట్నం: మొగదారమ్మ కాలనీలో వర్షపునీరు

గ్రామాల్లో అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ వెంకట మురళి అప్రమత్తం చేశారు. కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దారు, పురపాలక కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. సముద్రతీరం వెంబడి నివసిస్తున్న వారిని పరిస్థితిని బట్టి సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాయుగుండం తీరం దాటిన అనంతరం భారీవర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలు జారీ అయ్యాయి. మురుగుకాలువలన్నీ నిండుగా ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే చినగంజాం మండలంలో వాగులు ఉప్పొంగి వరి, వేరుశనగ, ఇతర పంటలు నీట మునిగాయి. భారీవర్షాలు కురిస్తే 2.26 లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి, 32 వేల ఎకరాల్లో ఉద్యానపంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. బలహీనంగా ఉన్న సాగు, మురుగునీటి కాలువల కట్టలకు గండ్లు పడే ప్రమాదం ఉంది. చినగంజాం, కొరిశపాడు, అద్దంకి, ఇంకొల్లు మండలాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి.

జిల్లాలో వర్షపాతం వివరాలు

చుండూరు 2మి.మీ., అమృతలూరు 0.8, వేమూరు 3.2, కొల్లూరు 10.2, భట్టిప్రోలు 0, చెరుకుపల్లి 3.2, పిట్టలవానిపాలెం 2.2, కర్లపాలెం 4.2, బాపట్ల 10.8, నిజాంపట్నం 17.2, నగరం 2.1, రేపల్లె 0, సంతమాగులూరు 0, బల్లికురవ 9.8, మార్టూరు 7, యద్దనపూడి 1.2, పర్చూరు 5.8, ఇంకొల్లు 31.2, జే.పంగులూరు 33.8, అద్దంకి 11.2, కొరిశపాడు 5.2, చీరాల 10, వేటపాలెం 13.2, చినగంజాంలో 18.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

హార్బర్‌లో ఒకటో నంబరు ప్రమాద సూచిక

నిజాంపట్నం, న్యూస్‌టుడే :బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం కారణంగా హార్బర్‌లో ఒకటో నంబరు ప్రమాద సూచిక ఎగుర వేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మోకా వెంకట రామారావు తెలిపారు. ఇప్పటికే వేటకు వెళ్లిన బోట్లు దరి చేరినట్లు ఆయన తెలిపారు. మత్స్యకారులెవరూ బోట్లలో చేపల వేటకు వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు మత్స్యశాఖ సహాయ సంచాలకుడు సైదానాయక్ తెలిపారు.




హార్బర్‌కు చేరిన బోట్లు

దీపావళి టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

బాపట్ల న్యూస్‌టుడే: దీపావళి టపాసుల దుకాణాల ఏర్పాటు, విక్రయానికి వ్యాపారులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జేసీ ప్రఖర్‌జైన్ అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుకాణాల లైసెన్స్‌ల కోసం ఈ నెల 20 నుంచి 25 లోపు మీ సేవ కేంద్రాలు, వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి పురపాలక కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు పట్టణాల్లో టపాసుల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయటానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. గుర్తించిన ప్రాంతాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. జనావాసాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీపావళి టపాసుల విక్రయానికి అనుమతి లేదన్నారు. దీనిని ఉల్లంఘించి ఎవరైనా విక్రయాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసుల విక్రయానికి ఈ నెల 29 నుంచి 31 వరకు మాత్రమే అనుమతి ఇస్తూ తాత్కాలిక లైసెన్స్‌లు మంజూరు చేస్తామని తెలిపారు. ఎన్జీటీ ఆదేశాల మేరకు హరిత టపాసులను మాత్రమే విక్రయించాలన్నారు. బాణసంచా అక్రమంగా తయారు, నిల్వ చేయటం చట్టవిరుద్ధమన్నారు.


అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జేసీ ప్రఖర్ జైన్

ఈ-పంట నమోదుతో రైతులకు నష్టపరిహారం

జే పంగులూరు, మార్టూరు, న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో దెబ్బతిన్న జే పంగులూరు మండలంలోని పంటల అంశం జిల్లాస్థాయిలో చర్చనీయాంశమైందని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ అన్నారు. స్థానిక రైతుసేవా కేంద్రంలో జరిగిన ఈ-పంట గ్రామసభకు మార్టూరు ఏడీఏ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పంట నష్టం అంచనాల గురించి ఏవో డి.సుబ్బారెడ్డి పంపిన నివేదిక చూసి ఆశ్చర్యపోయానన్నారు. క్షేత్రస్థాయిలో స్వీయ పరిశీలన చేసినట్లు చెప్పారు. ఆరుగాలం పండించిన మినుము పంట చివరి దశలో నేలపాలు కావటం కొంత ఇబ్బందికరంగా ఉందన్నారు. అందుకే ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకుంటే ప్రభుత్వం అందించే పరిహారం అందుతుందన్నారు. దీన్ని తేలిగ్గా తీసుకోవద్దని వివరించారు. మండలంలో మొత్తం 2600 ఎకరాల్లో మినుము సాగు చేయగా భారీస్థాయిలో నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. కొండమూరు, రేణంగివరం, అలవలపాడు, కోటపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

❖ మార్టూరు మండలంలోని బొల్లాపల్లి, తాటివారిపాలెం గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ, ఏడీఏ కేవీ.శ్రీనివాస్, ఏవో దదవీరగంధం కిరణ్‌కుమార్, రైతులతో కలసి పొలాల్లో పర్యటించారు. మినుము చేతికందే సమయంలో వానలకు పూర్తిగా దెబ్బతిందని అధికారుల వద్ద రైతులు వాపోయారు. సుమారు వెయ్యి ఎకరాల్లో పంట దెబ్బతిందని, కాయమీదున్న పైరు నల్లగా మారిందని, పండిన విత్తనాల్లో మొలకలు వస్తాయనే ఆందోళన వ్యక్తంచేశారు. వారివెంట ఏఈవో మౌలాలి, అభ్యుదయ రైతు వీరవల్లి కృష్ణమూర్తి ఉన్నారు.


బొల్లాపల్లి వద్ద దెబ్బతిన్న మినుము పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామకృష్ణ, ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో కిరణ్

చప్టాపై నీటి ప్రవాహం తగ్గేలా చర్యలు తీసుకోండి

పెదగంజాం (చినగంజాం): పెదగంజాం, నీలాయపాలెం వరద ముంపు ప్రాంతాల్లో పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు బుధవారం పర్యటించారు. బకింగ్‌హాం కాలువ పక్కన గ్రావెల్ రోడ్డుపై ఉన్న చప్టాపై పారుతున్న వరద నీటిలో నడుస్తూ పరిశీలించారు. తక్షణం చప్టాపై నీటి ప్రవాహాన్ని తగ్గించేలా ఇసుక పోయించాలని అధికారులకు, పెదగంజాంకు చెందిన తెదేపా తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డికి సూచించారు. నీటి ఉద్ధృతికి వాగుకు గండ్లు పడే అవకాశం ఉంటే ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రెండు పడవలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మునిగిన పంటల పరిస్థితులు, నాగన్న వాగు, కొంగల వాగుపై నీటి ప్రవాహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అవకాశమున్నంతలో వరద నీరు సముద్రంలోకి పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లించి, వ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఉప తహసీల్దార్ యు.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎ.శ్రీనివాసమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య, సర్పంచి నక్కల కృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు, అజాద్, బాబులు, నాగరాజు పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితిలో పెదగంజాం పల్లెపాలెం నుంచి గర్భిణి వి.విజయను బైక్‌పై బకింగ్‌హాం కాలువ రోడ్డు చప్టా వరకు తీసుకొచ్చి, అక్కడి నుంచి 108 వాహనంలో చీరాల తీసుకెళ్లారు. నాగన్న వాగు, కొంగలవాగుల వద్ద బుధవారం నీరు పారుతోంది. రాకపోకలు జరగకుండా సిబ్బందితో కాపలా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ప్రభాకరరావు తెలిపారు.


బకింగ్‌హాం కాలువ పక్కన రోడ్డు చప్టాపై వరద నీటి ఉద్ధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

గ్యాస్ లీకేజీతో ఆందోళన


పి.గుడిపాడు సమీపంలో ట్యాంకర్‌లో నుంచి వెలువడుతున్న గ్యాస్

మేదరమెట్ల, న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం పి.గుడిపాడు సమీపంలో బుధవారం రోడ్డు పక్కన ఆక్సిజన్ ట్యాంకర్‌ను నిలపగా దాని వెనుక భాగంలో నుంచి గ్యాస్ రావడం చూసిన సమీపంలోని హోటల్ సిబ్బంది, పొలాల్లో పనిచేస్తున్న రైతులు ఆందోళన చెందారు. ట్యాంకర్ చోదకుడు మాట్లాడుతూ.. లారీ ప్రయాణించిన సమయంలో వృథా గ్యాస్ విడుదల అవుతుందని, దానివల్ల ఎటువంటి ప్రమాదం జరగదని తెలిపారు. దీంతో రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ట్యాంకర్ గుంటూరు నుంచి చెన్నై వెళ్తున్నట్లు చోదకుడు చెప్పారు.

18 నుంచి అండర్-19 జిల్లా జట్ల ఎంపిక పోటీలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలబాలికల ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించబోతున్నట్లు స్కూల్‌గేమ్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.నరసింహారావు బుధవారం తెలియజేశారు. ఈ నెల 18న నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో బ్యాడ్మింటన్, 19న చిలకలూరిపేట ఏఎంజీ జూనియర్ కళాశాలలో హ్యాండ్‌బాల్, 21న సత్తెనపల్లి మండలంలోని నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో హాకీ, 22న ఖాజీపాలెం డాక్టర్ బీఎస్ రాజు జూనియర్ కళాశాలలో అథ్లెటిక్స్, 22న గుంటూరు బీఆర్ స్టేడియంలో టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ, 23న నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుట్‌బాల్, సైక్లింగ్, నవంబరు 2వ తేదీన రావెల జడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 2006 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఆధార్ కార్డు, ప్రిన్సిపల్ ధ్రువీకరణతో పదో తరగతి మార్కుల జాబితాతో హాజరవ్వాలని కోరారు.

లింగ నిర్ధారిత వీర్యం

పాడి రైతులకు వరం

పెయ్య దూడలకు పెరుగుతున్న డిమాండ్

ఈనాడు – అమరావతి

చూడి గేదెలు పెయ్యదూడలకు జన్మనిస్తే పశుపోషకులు మహాలక్ష్మిగా భావిస్తారు. ఆ దూడలే పుట్టేలా రూపొందించిన లింగ నిర్ధారిత వీర్య పరిజ్ఞానం క్రమంగా రైతులకు చేరువవుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈ విధానంలో చేసిన కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్ల ద్వారా పెయ్యదూడలు జన్మిస్తున్నాయి. పైగా 90 శాతం కచ్చితత్వం ఉంటోంది. ఇలా పుట్టిన దూడలు పూర్తి ఆరోగ్యంతో జీవిస్తున్నాయని పశుసంవర్ధకశాఖ అధికారులు చెబుతున్నారు. ఒకప్పుడు పల్లెల్లో ఆవులు, గేదెలు పాల దిగుబడికి; ఎద్దులు, దున్నలు వ్యవసాయ పనుల్లో ఉపయోగపడేవి. ఇటీవలకాలంలో సాగులో యంత్ర పరికరాలు రావడంతో ఎద్దులు, దున్నల అవసరం చాలావరకు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రైతులు పాడి ద్వారా ఆదాయం కోసం పెయ్యదూడలనే కోరుకుంటున్నారు. ఇది గుర్తించిన ప్రభుత్వం సెక్స్ సార్టెడ్ సెమన్ (లింగ నిర్ధారిత వీర్యం) పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చారు. గతేడాది నుంచి ఉమ్మడిజిల్లాలో ఈ కృత్రిమ గర్భధారణ విజయవంతమవుతోంది.

పాడి రైతుల ఆసక్తి

ఉమ్మడి జిల్లాలో గేదెల ద్వారా పాల ఉత్పత్తి ఎక్కువ. ఒక గేదె పెయ్యకు జన్మనిస్తే అది


పెయ్య దూడలను పరిశీలిస్తున్న అధికారులు

మూడేళ్ల తరువాత గర్భం దాలుస్తుంది. ఈ గేదె ఖరీదు బహిరంగమార్కెట్లో రూ. 60 వేల నుంచి రూ. లక్ష వరకు ఉంటోంది. అదే మగ దూడ ఖరీదు మూడేళ్లకు కేవలం రూ. 20 వేలే. పెయ్య గేదెగా మారితే 8 నుంచి 10 ఈతలు ఈనుతుంది. గేదె రోజుకు సగటున 6 లీటర్ల చొప్పున 8 నెలలపాటు పాలు ఇస్తుంది. లీటరు రూ. 60 చొప్పున లెక్కేస్తే రూ. 86,400 ఆదాయం వస్తుంది. ఇలా పది ఈతలు ఈనితే ఒక్క గేదె ద్వారా రూ. 8.64 లక్షలు వస్తుంది. గేదె సంతతి ద్వారా కూడా ఇదే విధంగా ఆదాయం వస్తుంది. అందువల్లనే పశుపోషకులు పెయ్యదూడలు పుట్టడానికి లింగ నిర్ధారిత వీర పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు.

రాయితీతో ప్రోత్సాహకం

లింగ నిర్ధారిత వీర్య పరిజ్ఞానాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు రైతులకు రాయితీ ఇస్తున్నారు. ఒక్కో ఇంజక్షను ఖరీదు రూ. 1,350 కాగా రైతులకు రూ. 500కే అందిస్తున్నారు. ఈ మొత్తం చెల్లిస్తే రెండు సార్లు ఇంజక్షన్ చేస్తారు. అప్పటికీ గర్భధారణ రాకపోతే ఆ మొత్తం తిరిగిచ్చేస్తారు.

❖ ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ ఏడాది కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు 40 వేలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇందులో 4 వేలు లింగ నిర్ధారిత వీర్యం ఇంజక్షన్లు వేయాలని నిర్ణయించారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి క్షేత్రస్థాయి యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. అనేకమంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని గుంటూరు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి నరసింహారావు తెలిపారు. అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు.

పూర్తిగా ప్రారంభం కాని మద్యం దుకాణాలు

- 35 చోట్ల విక్రయాలు
- అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో భారీ వర్షాల ప్రభావం

బాపట్ల, చెరుకుపల్లి గ్రామీణ, నిజాంపట్నం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రైవేటు మద్యం దుకాణాల ప్రారంభంలో తొలి రోజు బుధవారం ఆటంకాలు ఎదురయ్యాయి. జిల్లాలో 117 దుకాణాలకుగాను 35 దుకాణాలు మాత్రమే ప్రారంభమై మద్యం విక్రయాలు చేపట్టారు. భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిని అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలకు ఒంగోలు ఎక్సైజ్ శాఖ డిపో నుంచి మద్యాన్ని వాహనాల్లో తరలించటం కష్టసాధ్యమైంది. ఈ మూడు నియోజకవర్గాల్లో 90 శాతం దుకాణాలు తెరుచుకోలేదు. ఆన్‌లైన్లో ఇన్‌వాయిస్ సైతం 5శాతం మార్జిన్ మాత్రమే చూపటంతో తెనాలి ఎక్సైజ్ శాఖ డిపో నుంచి మద్యం కేసులను వ్యాపారులు మంగళవారం తీసుకోలేకపోయారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత మార్జిన్ 20 శాతంగా ఆన్‌లైన్‌లో వచ్చింది. బుధవారం ఉదయం నుంచి డిపో నుంచి మద్యం కేసులు తెప్పించారు. బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 19 మద్యం దుకాణాలు ఉండగా బుధవారం రాత్రికి 8 దుకాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయి. బాపట్ల పట్టణంలో మూడు దుకాణాల్లో మద్యం విక్రయాలు ప్రారంభించారు. మరో నాలుగు దుకాణాలు ప్రారంభించాల్సి ఉంది. వేమూరు, రేపల్లె, నగరం, చీరాల, పర్చూరు, అద్దంకి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నాలుగైదు దుకాణాలు మాత్రమే ప్రారంభించగలిగారు. భారీవర్షాల కారణంగా ఒంగోలు డిపో నుంచి మద్యాన్ని బుధవారం తీసుకురాలేకపోయారు. ప్రభుత్వ దుకాణాలు మూసివేయటం, ప్రైవేటు దుకాణాల్లో విక్రయాలు ప్రారంభించకపోవటంతో మందుబాబులు సాయంత్రం వరకు వేచి చూశారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం, కర్లపాలెం ప్రధాన కూడలి, బాపట్ల పట్టణం, ఖాజీపాలెం దుకాణాల్లో బారులు తీరి మద్యం కొనుగోలు చేశారు. భారీవర్షాల వల్ల ఎక్సైజ్ శాఖ డిపోల నుంచి అన్ని దుకాణాలకు మద్యం కేసులు సరఫరా కాలేదన్నారు. అర్ధరాత్రికి డిపో నుంచి అన్ని దుకాణాలకు మద్యం కేసులు చేరేలా చర్యలు చేపడుతున్నట్లు డీపీఈవో దేవదత్తు తెలిపారు. గురువారం నాటికి అన్ని దుకాణాల్లో మద్యం విక్రయాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. చెరుకుపల్లిలో కొత్త మద్యం దుకాణం అందుబాటులోకి వచ్చింది. తెనాలి రోడ్డులో నిన్నటి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచిన మద్యం దుకాణం ముందు బారికేడ్లు తొలగించి దుకాణం దక్కించుకున్న యజమాని పూజ చేసి విక్రయాలు మొదలు పెట్టాడు. మందుబాబులు మద్యం కొనుగోలు కోసం దుకాణం వద్దకు చేరడంతో సందడి వాతావరణం నెలకొంది. మండల కేంద్రం నిజాంపట్నంలో రెండు, కూచినపూడి, అడవులదీవిలో ఒకటి చొప్పున దుకాణాలు కేటాయించారు. కానీ ఆయా దుకాణాలకు మద్యం సరఫరా కాక పోవడంతో దుకాణాలు ప్రారంరంభం కాలేదు. గోదాముల నుంచి ఆయా షాపులకు మద్యం కేటాయింపులు జరగక జాప్యం జరిగిందని నగరం ఎక్సైజ్ సీఐ ప్రసాద్ తెలిపారు.


కర్లపాలెంలోని దుకాణం వద్ద మద్యం ప్రియులు

పాత ధరలకే విక్రయం

జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభమైన మద్యం దుకాణాల్లో పాత ధరలకే మద్యాన్ని విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.99కే క్వార్టర్ మద్యం ఇంకా ఎక్సైజ్ శాఖ డిపోల నుంచి సరఫరా కాలేదు. పాత ధరలతో మాత్రమే డిపో నుంచి దుకాణాలకు కేటాయించారు. అన్ని రకాల మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు.

పులిచింతలకు పెరిగిన వరద ప్రవాహం

అచ్చంపేట, న్యూస్‌టుడే: పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరిగింది. బుధవారం రాత్రి 8గంటలకు రెండు రేడియల్ గేట్లు ఎత్తి దిగువకు 41,546, విద్యుత్తు ఉత్పత్తికి 16,000 కలిపి మొత్తం 57,546 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్లు ఏఈఈ రాజు తెలిపారు. ఎగువ నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతం నుంచి 78,840 క్యూసెక్కులు వచ్చి చేరిందన్నారు. దీంతో ప్రాజెక్టులో 42.16 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఆయన తెలిపారు.

(c) eenadu

నాడు డొల్లతనం.. నేడు బయటపడుతోంది..!



పమిడిమర్రు ఎంపీయూపీ పాఠశాల భవనం

నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తామని గత వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. కానీ క్షేత్రస్థాయిలో పనులు అందుకు భిన్నంగా ఉన్నాయి. మండల పరిధిలో పమిడిమర్రు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో 2022-23లో నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులు



పైపై రంగులద్దారనడానికి ఇదే నిదర్శనం

అందుకు అద్దం పడుతున్నాయి. నిర్వహించిన అయిదారు నెలలకే పనుల్లో డొల్లతనం బయట పడుతోంది. పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ముగ్గురు ఉపాధ్యాయలు పనిచేస్తున్నారు. ఏనాడో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. దీనికి తోడు పాఠశాల భవనం రోడ్డు కన్నా పల్లంగా ఉంది. దీని వల్ల వర్షం నీరు నేరుగా పాఠశాల ఆవరణలో చేరి తిష్టవేస్తోంది. భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో శ్లాబు పెచ్చులూడి పడుతోంది. పెచ్చులు విద్యార్థులపై పడే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు ముందుగానే శ్లాబు పెచ్చులను కర్రలతో తొలగిస్తున్నారు. ఎస్సీ కాలనీలో ఉన్న ఈ పాఠశాల శిథిలమైనా కొత్త భవనాలు నిర్మించాల్సింది పోయి పైపై రంగులద్ది చేతులు దులుపుకొన్నారు. భవనం శ్లాబు పెచ్చులూడి పడుతోందని వర్షాలు కురిసిన సమయంలోచిన్నారులను బడికి పంపాలంటే భయంగా ఉంటోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఎంఈవో లాజర్ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

- నగరం, న్యూస్‌టుడే



శ్లాబు దుస్థితి

బాధితులకు సత్వర న్యాయం

బాపట్ల, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేయాలని జేసీ ప్రఖర్‌జైన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్లో బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయాలన్నారు. ఎట్రాసిటీ చట్టం కింద నమోదు చేసిన కేసుల దర్యాప్తు వేగంగా కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి ఆన్‌లైన్లో దరఖాస్తు చేయించాలన్నారు. గత పది నెలల్లో జిల్లాలో 86 ఎట్రాసిటీ కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇప్పటి వరకు 68 కేసుల్లో బాధితులకు రూ.33 లక్షలు పరిహారం అందించామన్నారు. ప్రాథమిక దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. మూడు కేసుల్లో దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. పాత ప్రకాశం జిల్లాలో 138 కేసులు జిల్లా పరిధిలోకి రాగా అవన్నీ కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ బాధితులకు మేలు చేయటానికే చట్టాలు ఉన్నాయన్నారు. బాధితులకు సత్వర పరిష్కారం చూపకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాజీ పడుతున్న కేసుల్లో అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్వో సత్తిబాబు, డీఎస్‌డబ్ల్యూవో రాజా దెబోరా, డీటీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బైంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచి, బాపట్ల జిల్లా, పిన్‌కోడ్-523155.

ఉద్దేశించిన అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద అమ్మకమునకు ఉద్దేశించిన ప్రకటన

దిగువ వారికి,

ఋణగ్రహీతలు: 1) శ్రీ ఆమంచి రాజేంద్రప్రసాద్, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.4-47, అంకమ్మ టెంపుల్ దగ్గర, వేటపాలెం, బాపట్ల జిల్లా-523167. 2) శ్రీ ఆమంచి శ్రీనివాసరావు, తండ్రి: లేటు వెంకటేశ్వర్లు, డి.నెం.4-47, అంకమ్మ టెంపుల్ దగ్గర, వేటపాలెం, బాపట్ల జిల్లా-523167. 3) శ్రీమతి ఆమంచి రాజ్యలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.4-47, అంకమ్మ టెంపుల్ దగ్గర, వేటపాలెం, బాపట్ల జిల్లా-523167. **హామీదారు:** 4) శ్రీ కంకట మోహనరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 10-1-139, కొత్తపేట గ్రామము, వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా-523157.

సర్/మేడమ్,

విషయము: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచి నుండి శ్రీ ఆమంచి రాజేంద్రప్రసాద్ యొక్క ఋణ ఖాతా నెం. 3950962487 కు సంబంధించి********

శ్రీ ఆమంచి రాజేంద్రప్రసాద్, తండ్రి: శ్రీనివాసరావు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచి నుండి **30-10-2015 తేదీన రూ.1,80,00,000/- (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు)** ఋణ సదుపాయములు పొందియున్నారు. సదరు ఖాతాకు సంబంధించి క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను తనఖా మరియు కుదవ పెట్టబడినది. కాని ఋణగ్రహీతలు / హామీదారులు బ్యాంకుకు చెందిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు మరియు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీతలను బకాయి మొత్తం మరియు వడ్డీ & ఛార్జీలతో తిరిగి చెల్లించమని **తేదీ.01-09-2022** తో డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనచో బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములను వినియోగించు కొనుచూ మీకు చెందిన సెక్యూరిటీలను స్వాధీనము చేసుకోబడునని సదరు నోటీసులో స్పష్టముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద ఈ క్రింది షెడ్యూలు ఆస్తులను ఈ క్రింది సంతకముదారు **తేదీ.21-12-2022** న స్వాధీనము చేసుకోవడమైనది. బ్యాంకుకు చెందిన బకాయి మొత్తము ప్రస్తుత **తేదీనాటికి రూ.1,87,75,987.29/- (అక్షరాల ఒక కోటి ఎనభై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయలు మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయములతో రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను అమ్ముటకు హక్కులు కలిగియున్నారు. ఇ-వేలము నిర్వహించడం ద్వారా ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల గడువు ముగిసిన తర్వాత విక్రయాన్ని నిర్వహించాలని ఉద్దేశించబడింది.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తుల యొక్క పూర్తి వివరములు, అమ్మకమునకు ఉద్దేశించిన ఆస్తులు ఈ క్రింది విధముగా తెలుపబడినవి.

ఆస్తి వివరములు: న్యూ బాపట్ల జిల్లా (పాత ప్రకాశం జిల్లా), వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి గ్రామము, సాయినగర్ ఏరియా ఎదురు, **శ్రీ ఆమంచి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు** పేరునగల రెసిడెన్షియల్ ఇల్లు.

సర్వే నెం./ఖాతా నెం./ఇంటి నెం./స్థలము నెం.: ఆర్.యస్.నెం.: యస్.నెం. 69/9, 69/18, 69/17, 69/8, 69/6, సమీప డి.నెం.4-128.

విస్తీర్ణము / స్థలము యొక్క ఏరియా / భవనము: 6025.8 చ॥గ॥

లొకేషన్ / సబ్ జిల్లా / గ్రామము / మునిసిపాలిటీ మొ॥: రెసిడెన్షియల్ ఇల్లు, సాయినగర్ ఏరియా ఎదురు, పందిళ్ళపల్లి గ్రామము, వేటపాలెం మండలం, న్యూ బాపట్ల జిల్లా (పాత ప్రకాశం జిల్లా)

సరిహద్దులు: న్యూ బాపట్ల జిల్లా (పాత ప్రకాశం జిల్లా), వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి గ్రామము, సాయినగర్ ఏరియా ఎదురు, 6025.8 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందలి రెసిడెన్షియల్ ఇంటికి హద్దులు: **తూర్పు:** సర్కారు రోడ్డు; **దక్షిణం:** కె.పద్మావతి యొక్క స్థలము; **పడమర:** ఆమంచి శ్రీహరి; **ఉత్తరం:** ఆమంచి సుబ్బరావమ్మ మొ॥ స్థలము.

పైన పేర్కొన్న షెడ్యూలు ఆస్తికి రిజర్వు ధర: రూ.4,51,80,000/- (అక్షరాల నాలుగు కోట్ల యాభై ఒక్క లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

తేది: 15-10-2024, ప్రదేశము: చీరాల సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అయిదేళ్లలో కనీసం గ్రీజు పూయలేదు



ముళ్ల కంపలతో నల్లమడ మిగులు నీటి పాత లాకులు

భారీ వర్షాల కారణంగా వరదలొస్తే కొమ్మమూరు కాలువ నుంచి నీటిని నల్లమడ వాగులోకి విడుదల చేసేలా ఆంగ్లేయుల హయాంలో నిర్మించిన నల్లమడ సర్ప్లస్ లాకులు శిథిలావస్థకు చేరాయి. లాకుల వంతెన కుప్పకూలేలా ఉంది. కొత్త లాకుల షట్టర్లు సైతం తుప్పుపట్టి దెబ్బతిన్నాయి.



గత ఏడాది మిగ్‌జాం తుపాను సమయంలో కొమ్మమూరు కాలువకు పడిన గండి

- ✦ నల్లమడ ఆధునికీకరణ ఊసెత్తని వైకాపా పాలకులు
- ✦ శిథిలావస్థలో లాకుల వంతెన, షట్టర్లు

బాపట్ల, న్యూస్‌టుడే

2019–24 మధ్య వైకాపా అయిదేళ్ల పాలనలో ఈ షట్టర్లకు కనీసం గ్రీజు కూడా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పాత వంతెన స్థానంలో కొత్తది నిర్మాణం ఊసే మరిచారు. ఏటా అక్టోబరు నుంచి నవంబరు వరకు తుపానులు, వాయుగుండాల ప్రభావంతో భారీ వర్షాలు కురిసి కొమ్మమూరు కాలువకు పదుల సంఖ్యలో గండ్లు పడి వేల ఎకరాల్లో పంటలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.



మరమ్మతులు చేయాల్సిన షట్టర్లు

కాలువ కట్టలు ధ్వంసం: నల్లమడ వాగుకు 2013, 2016లో వచ్చిన వరదలకు కొమ్మమూరు కాలువ కట్టలు ధ్వంసమయ్యాయి. వాగులో వరద నీరు పొంగి కట్టలకు పదుల సంఖ్యలో గండ్లు పడ్డాయి. ఇసుక బస్తాలు వేసి మరమ్మతులు చేశారు. కొమ్మమూరు కాలువ ఆధునికీకరణకు 2010లో రూ.210 కోట్లు కేటాయించినా కేవలం రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు చేసి నామమాత్రంగా పనులు చేశారు. శిథిలావస్థకు చేరిన నల్లమడ సర్ప్లస్ లాకుల వంతెన స్థానంలో కొత్తది నిర్మించలేదు. షట్టర్లు తుప్పుపట్టి దెబ్బతిన్నా నిర్వహణకు గత వైకాపా ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదు.



శిథిలమైన వంతెన

శాశ్వత చర్యలు అవసరం

గతేడాది డిసెంబరు 5న మిగ్‌జాం తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కొమ్మమూరు కాలువలో వరద నీరు ప్రవాహించింది. ఆంగ్లేయుల హయాం నాటి సర్ప్లస్ లాకులు శిథిలావస్థకు చేరుకు, నాలుగు దశాబ్దాల క్రితం జలవనరుల శాఖ నిర్మించిన సర్ప్లస్ లాకుల నుంచి తగినంత వరద నీరు నల్లమడ వాగులోకి వెళ్లకపోవటం వల్ల కొమ్మమూరు కాలువ పొంగిపొర్లింది. బాపట్ల, పర్చూరు, చినగంజాం మండలాల పరిధిలో కాలువ కట్టలు తెగి పదుల సంఖ్యలో గండ్లు పడ్డాయి. వాటిని పూడ్చటానికి కూడా వైకాపా పాలకులు నిధులు మంజూరు చేయలేదు. తాజాగా ఈ ఏడాది జూన్‌లో తెదేపా నేతృత్వంలో అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జులైలో తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి గండ్లు పూడ్చారు. అనంతరం ఆగస్టు 30, 31తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు కొమ్మమూరు కాలువ కట్టకు గండి పడింది. నల్లమడ సర్ప్లస్ లాకుల కొత్త వంతెన నిర్మించి, ప్రస్తుత లాకుల షట్టర్లకు మరమ్మతులు చేస్తేనే వరద నీరు కాలువ నుంచి వేగంగా వాగులోకి వెళ్లి కాలువ కట్టలకు గండ్లు పడకుండా ఉంటాయి. కొమ్మమూరు కాలువ కట్టలను శాశ్వతంగా పటిష్ఠ పరచాల్సి ఉంది.

మరమ్మతులు చేయిస్తాం

ప్రస్తుతం పంటల సీజన్ ఉన్నందున తాత్కాలికంగా సర్ప్లస్ లాకుల వంతెన షట్టర్లకు మరమ్మతులు చేయిస్తాం. కొమ్మమూరు కాలువకు పడిన గండిని సాధ్యమైనంత త్వరగా పూడ్చివేయిస్తాం. శాశ్వత పనులు వచ్చే ఏడాది వేసవిలో చేపడతాం. **- ప్రసాద్, డీఈ, జలవనరుల శాఖ**

లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం పోలీస్‌స్టేషన్‌ను బాపట్ల ఎస్పీ తుషార్ డూడి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వచ్చే వరద నీరు నాగన్న వాగు, కొంగల వాగు, బకింగ్‌హాం కాలువ పక్క వాగులపై నీటి ప్రవాహ ఉద్ధృతిపై పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేసి, ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షితమైన పునరావాస కేంద్రాలకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మద్యం అక్రమ అమ్మకాలపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలన్నారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పల్లెనిద్ర, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు చేయాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు, ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని చెప్పారు. చినగంజాం పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బంది వేర్వేరుగా పిలిచి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖాపరంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దస్త్రాలు పరిశీలించారు. దస్త్రాలకు సంబంధించి ఎస్సై రమేష్‌ను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఇంకొల్లు సీఐ వైవీ రమణయ్య పాల్గొన్నారు.



దస్త్రాన్ని పరిశీలిస్తూ ఎస్సై రమేష్‌ను ప్రశ్నిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

AUTO

AUTO FINANCE

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం

2015 పైన మోడల్‌గల ట్రాక్టర్లకు అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.

సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ గుంటూరు. 8985966463 8985060728 9493545717

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

గుంటూరు బ్రాడీపేట 2/21లో 52 లక్షలకే 65 గజాల G+1 ఇల్లు 4 రోడ్ల జంక్షన్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 93810 60509, 95153 85664.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, లాం, లో ఫార్మహౌస్ ప్లాట్స్ 40 Ft. సిమెంట్ రోడ్డుతో 750 to 3000 గజాలు ఇంటితో కలవు. సంప్ర: 95021 68948.

JOBS

Montessori EM School GNT Requires Teachers, Incharges and PET. Contact: 6305028254.

ARIES Agro Ltd. (CMPL) Guntur, Need Accountants (M.Com) with 3 Yr. Exp. Contact Below Phone Numbers. Ph: 99665 34777, 90307 20095. Email: staffbala5@gmail.com.

EENADU Classifieds

గుంటూరు, బ్రాడీపేట, 4/14 వ లైన్‌లోని శ్రీరామ మెడికల్స్ రిటైల్ షాపులో సేల్స్‌బాయ్స్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. వ: 40 సం॥లోపు. లోకల్ పర్సన్స్ మాత్రమే. 98498 88860.

సైట్ ఇంజనీర్స్ కావలెను. విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి ఏరియాలలో కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు ఆసక్తిగల వారు సంప్ర॥ Ph: 97016 89312.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషెంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.

పార్థ డెంటల్ హాస్పిటల్‌కు ఫ్రంట్ ఆఫీస్ రిసెప్షనిస్ట్ కావలెను. పార్థ డెంటల్ & హెయిర్ క్లినిక్ లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు. ✆: 79811 23269.

GK గ్రూప్ వారి సీవా ఏరోసొల్యూషన్ (ఆక్వా) నందు ప్రకాశం, బాపట్ల జిల్లాలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 91775 72456.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్, గుంటూరు నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (F) కావలెను. శాలరీ: 14k - 16k, అర్హత: ఇంటర్ ఆపైన. MS - ఆఫీస్, XL వచ్చి వుండవలెను. వ: 30-35. మరియు మంగళగిరి నందు కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ (M) కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన. 2 వీలర్ తప్పనిసరి. వ: 25-35. 91540 67714, 91547 46824.

సత్య హాస్పిటల్ నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ రిసెప్షనిస్టులు కావలెను. జీతం. 15000, టైం 7AM to 9PM, Cell: 63038 68773, 92464 86878.

ఆడ్రన్ కలెక్షన్స్‌కు బైక్‌వున్న బాయ్స్ కావలెను. No Calls, Only వాట్సాప్, మీ పేరు, జిల్లా పేరు పంపండి. రోజుకు 700/- రూ॥. Cell: 9948323340.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని/ వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. ✆ 99120 11499, 99120 11899.

బ్రాహ్మణ వంట వాళ్ళు కావలెను. సంప్రదించండి. శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమము, పెంచలకోన, రాపూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా. Ph.No: 97051 86006.

గుంటూరు, అమరావతి రోడ్డు దంత వైద్యశాల నందు పార్ట్/ ఫుల్‌టైమ్‌గా హెల్పర్ (Female) కావలెను. టైమింగ్స్: ఉ: 9.30 - మ: 2; సా 5 - రా 9. అర్హత: 10th పాస్. 94912 23519.

గర్ల్స్ హాస్టల్ ఇన్‌ఛార్జీలుగా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము 10,000/- నుండి 12,000/- వరకు ఇవ్వబడును. Age: 20+, Qualification: SSC. ఉచిత భోజనం మరియు వసతి ఇవ్వబడును. పనిచేయు స్థలం: గుంటూరు. Master Minds. Contact: 91000 24059.

SR Traders వారి Grocery Items గుంటూరు జిల్లా వ్యాప్తముగా మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. 73309 93349.

ఆఫీసులో పనిచేయుటకు టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్, ఫ్లోర్ ఇన్‌ఛార్జ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్రదించగలరు. Ph 97046 67268.

టీచర్లు కావలెను. I to V EM క్లాసులకు ఇంగ్లీష్, మాథ్స్ బోధించుటకు అర్హత కలిగిన లేడీ టీచర్లు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. విశ్వజ్యోతి పబ్లిక్ స్కూల్, 1 వ లైన్, ఇందిరానగర్ కాలనీ, సంగడిగుంట, గుంటూరు. 93941 01357.

ఆడ పనిమనిషి కావలెను. తెనాలి పరిసర ప్రాంతంలోని ఫ్యామిలీకి వంటపని, ఇంటిపని చేయుటకు సంప్ర॥ ఆకర్షణీయమైన జీతం. ✆: 78930 09924.

SECURITY GUARDS

గుంటూరు పల్నాడు జిల్లా మాచర్ల మండలం నాగార్జున సాగర్ దగ్గర Power Grid నందు Ex-Servicemen Gunman కావలెను. 9063941335.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

హోం ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా ఎంపీ తెన్నేటి



సమావేశంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, న్యూస్‌టుడే: దిల్లీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోం ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ బుధవారం ప్రమాణం చేశారు. అనంతరం నిర్వహించిన కమిటీ తొలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, లోక్‌సభ స్పీకర్ ఓంప్రకాష్ బిర్లా, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృష్ణప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. తెన్నేటి ఇప్పటికే లోక్‌సభ ప్యానల్ స్పీకర్‌గా వ్యవహరిస్తున్నారు.

నీట మునిగిన వైఎస్సార్ కాలనీ



వరద నీరు ప్రవేశించిన వాడరేవు వైఎస్ఆర్ కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం వాడరేవు గ్రామ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో వరద నీరు ప్రవేశించింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి పల్లంలో ఉన్న ఈ కాలనీలోకి వరద నీరు చేరడంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలించారు. పొక్లెయిన్‌ను రప్పించి, వరద నీటిని సముద్రానికి మళ్లించారు. ఎస్సై శివకుమార్ స్థానికులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

ఘరానా మోసంపై కేసు నమోదు

అమృతలూరు, న్యూస్‌టుడే: ఊరికి వెళ్లే హడావిడిలో వ్యక్తిని నమ్మించి మోసగించి అతని వద్ద ఉన్న నగదు తీసుకుని ఉడాయించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్లకు చెందిన శ్యాంసన్ ఈనెల 14న ఉదయం గుంటూరు వెళ్లేందుకు బస్సు కోసం బాపట్ల బస్టాండ్ వద్ద వేచి ఉన్నాడు. ఎంతసేపటికి బస్సు రాకపోవడంతో అటుగా వెళుతున్న కారును ఆపి గుంటూరు వెళ్లాలని తెలుపగా వారు అటే వెళుతున్నామని కారులో ఎక్కించుకున్నారు. పొన్నూరు చేరాక అమృతలూరు మండలం ఇంటూరు రోడ్డు వైపు కారును దారి మళ్లించారు. ఈ విషయాన్ని గుర్తించిన శ్యాంసన్ ఇదేంటని వారిని ప్రశ్నించాడు. దీంతో కారులో ఉన్న వ్యక్తులు కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న రూ.20వేల నగదు తీసుకుని చందోలులో వదిలి పరారయ్యారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై అమరవర్ధన్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

చేపల చెరువుల్లో నిషేధిత కోళ్ల వ్యర్థాలు



చెరువులో తేలియాడుతున్న వ్యర్థాలు

శింగరకొండపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: చేపల చెరువుల్లో నిషేధిత కోళ్ల వ్యర్థాలు ఉపయోగిస్తున్నారు. అద్దంకి మండలం శింగరకొండపాలెం, చక్రాయపాలెం తదితర గ్రామాల పరిధిలోని సుమారు 150 ఎకరాల్లో చేపల చెరువులు ఉన్నాయి. వీటిల్లో చేపలకు ఆహారంగా కోళ్లవ్యర్థాలు అందిస్తున్నారు. ఈ రకమైన ఆహారం వల్ల ప్రజలకు, ప్రకృతికి హాని కలుగుతుందనే ఉద్దేశంలో ప్రభుత్వం నిషేధించింది. చేపల పెంపకానికి తేలికపాటి ఆహారాన్ని మాత్రమే అందించాలి. ఇవి వ్యయంతో కూడుకున్నాయి. అదే కోళ్ల వ్యర్థాలైతే తక్కువ ధరకు అందుబాటులో ఉంటున్నాయి. అద్దంకికి చెందిన వ్యక్తి పట్టణంలోని సుమారు 20 చికెన్ దుకాణాల నుంచి వచ్చిన వ్యర్థాలను ప్రతిరోజూ సేకరిస్తారు. వాటిని ప్లాస్టిక్ డ్రమ్ముల్లోకి చేర్చి అద్దంకి, కొరిశపాడు, ముండ్లమూరు, దర్శి ప్రాంతాల్లోని చేపల చెరువుల యజమానులకు అందిస్తున్నారు. ఈవిధానాన్ని గుర్తించిన మత్స్య శాఖ అధికారులు గతంలో తనిఖీ చేసి, అపరాధ రుసుం విధించారు. ఈవిషయమై బాపట్ల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవీంద్ర మాట్లాడుతూ చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం నిషేధమన్నారు. మరోసారి ఆయా చెరువుల్ని పరిశీలించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

120 మద్యం సీసాల స్వాధీనం



వేటపాలెం, న్యూస్‌టుడే: పక్కా సమాచారంతో ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం తెల్లవారుజామున చల్లారెడ్డిపాలెంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న కె.గోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ చేసిన 120 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, అతడ్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 157, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 268 చికెన్ స్కిన్‌లెస్ - 278.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 505 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008538017

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు బాపట్ల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాలలో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు బాపట్ల మండలం చెరువుజమ్ములపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 15న గుంటూరు బీఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన కె.విజయ్, ఎ.మణికంఠ (10వ తరగతి), సీహెచ్ శివమణికంఠ (9వ తరగతి) పాల్గొని ప్రథమస్థానం సాధించారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలవటంతో పాటు రాష్ట్రస్థాయి అండర్-17 ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వి కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు బోయిన వీరచంద్ర బుధవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచి బోయిన వెంకటేశ్వరమ్మ, పాఠశాల కమిటీ ఛైర్మన్ బి.నాగరాజు, గ్రామపెద్దలు అభినందించారు.

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589, 91549 76437

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

అధ్వాన రోడ్లను బాగుచేయాలి

చుండూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని ఎంపీపీ జాలాది రూబెన్ అధికారులను కోరారు. చుండూరు మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం, సాధారణ, వివిధ శాఖల నుంచి రూ. 20.84కోట్ల నిధులు వస్తాయని అంచనా వేశారు. అందులో రూ.20.49కోట్లు ఖర్చులకు, రూ.34.77లక్షలను మిగులుగా చూపాలని తీర్మానించారు. ముందుగా తుంగభద్ర సైడ్ ఛానల్ నుంచి అంబేడ్కర్‌నగర్‌కు వెళ్లే వరాల కాల్వను బాగు చేయాలని పలువురు సభ్యులు కోరారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్యశాఖ సిబ్బంది సూచించారు. వర్షం కారణంగా వ్యవసాయ, డ్రెయినేజీ, సాగునీటి శాఖల అధికారులు గైర్హాజరైనట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో కుమారస్వామి తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ కోరారు. చెరుకుపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పీఎం సూర్యఘర్ యోజన సద్వినియోగం చేసుకొనేందుకు ముందుకు రావాలని విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంలో డీటీ అనగాని శాంతలక్ష్మి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73135, వేమూరు: 91107 837382

? పట్టణంలో రైలుపేట నాలుగో వార్డులో వీధి దీపాలు వెలగక ఆయా వీధుల్లో రాత్రిళ్లు చీకటిగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- సుబ్బారావు, స్థానికుడు**

✔ వెలగని వీధి దీపాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరిస్తాం.
- శ్రీనివాసులు, పురపాలక డీఈ - న్యూస్‌టుడే, బాపట్ల

వాహన చోదకులకు ధ్రువపత్రాలు తప్పనిసరి



ద్విచక్రవాహనదారులకు సూచనలిస్తున్న ఎస్సై జనార్దనరావు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా తమ వెంట వాహన ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలని వెదుళ్లపల్లి ఎస్సై పి. జనార్దనరావు సూచించారు. జాతీయ ర రహదారి 216(ఎ)పై వెదుళ్లపల్లి కూడలిలో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. చోదకులు తప్పని సరిగా శిరస్త్రాణం ధరించాలని, తద్వారా ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, లేదంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది శ్రీధర్, గోపయ్య, వెంకటేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

ఆహ్లాదం.. ఆమడదూరం

రేపల్లెలో అక్కర తీర్చని ఉద్యానవనాలు



చంద్రమౌళి పార్కులో నీరు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

పట్టణంలో చిన్నారులు, విద్యార్థులు ఆహ్లాదానికి దూరమవుతున్నారు. రోజంతా పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు సాయంత్రం సమయం లేదా సెలవు రోజుల్లో కొద్దిసేపు సేదదీరి ఉల్లాసంగా గడిపేందుకు వీలుగా చంద్రమౌళి, తాడివాక శ్రీనివాసరావు, బీఆర్ అంబేడ్కర్ పేరిట ఉద్యానవనాలను పురపాలకలు ఏర్పాటు చేయించారు. వారి ఆశయానికి అధికారుల నిర్లక్ష్యం తూట్లు పొడుస్తోంది. భారీ వర్షం కురిస్తే పార్కుల్లో నీరు తిష్టవేస్తోంది. పురపాలిక సంఘం పరిధిలో 14 ఏళ్లలోపు విద్యార్థులు సుమారు 4 వేల మంది ఉన్నారు. వీరితో పాటు చిన్నారుల తల్లిదండ్రులు, వృద్ధులు ఉద్యాన వనాలకు వస్తుంటారు. చంద్రమౌళి, శ్రీనివాసరావు పార్కుల్లో చిన్నారులు ఆటలాడేందుకు ఏర్పాటు చేసిన రంగుల రాట్నం, ఉయ్యాలలు, జారుడు బల్లలు మరమ్మతులకు గురయ్యాయి. విద్యుత్తు కాంతుల నడుమ నీరు పైకి విరజిమ్మాల్సిన నీటికారంజిలు (ఫౌంటేన్లు) పూర్తిగా పాడయ్యాయి. ఇటీవల ఆధునికీకరించిన అంబేడ్కర్ పార్కులో ఎక్కువ మంది పిల్లలు ఆడుకునేందుకు వస్తున్నారు. దీంతో అందరికీ అక్కడ చోటు చాలడం లేదు. చంద్రమౌళి పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ వద్ద రాత్రి వేళ విద్యుత్తు దీపాలు వెలగక మహిళలు, పిల్లలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయమై కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ రూ.15 లక్షలతో చంద్రమౌళి పార్కు, రూ.12 లక్షలతో తాడివాక శ్రీనివాసరావు పార్కు అభివృద్ధి చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్ వద్ద విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టామని పనులు పూర్తయితే పట్టణంలోని చిన్నారులకు పూర్తిస్థాయిలో ఆహ్లాదంగా గడిపే అవకాశం ఉంటుందన్నారు.



నిరుపయోగంగా మారిన ఫౌంటేన్



పాడైన రంగుల రాట్నం

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

జాతీయ రహదారి పక్కన రక్షణ కంచె తొలగింపు



చెరుకుపల్లి సంతబజారు వద్ద ఇనుప కంచెకు గొళ్లెం ఏర్పాటు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి అభివృద్ధి పనుల అనంతరం నివాస ప్రాంతాల వద్ద రోడ్డుకు రెండు వైపులా రక్షణ కోసం నిబంధనల ప్రకారం అధికారులు ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. దీంతో దుకాణాల్లోకి వినియోగదారులు నేరుగా వచ్చే వీలు లేకపోవడంతో చెరుకుపల్లిలో కొందరు వ్యాపారులు ఇష్టానుసారం తమ దుకాణాల ముందు ఈ ఇనుప కంచె తొలగించి దారులు ఏర్పాటు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 35 మీటర్ల నుంచి 50 మీటర్ల మధ్య ఎక్కడా దారి ఏర్పాటు చేయకూడదు. దీనిని ఎవరూ పాటించడం లేదు. ఈనెల 17 నుంచి 19 వరకు జాతీయ రహదారి అభివృద్ధి పనులు జరిగిన చోట్ల ఉన్నతాధికారులు పర్యవేక్షణకు వస్తున్నారని సమాచారం. దీంతో కొందరు తమ దుకాణాల ముందు తొలగించిన ఇనుప కంచెలకు గొళ్లాలు బిగించారు. గుళ్లపల్లిలోనూ ఇదే పంథా కొనసాగుతోంది. భవిష్యతులో ఏదైనా ప్రమాదం జరిగి వాహనాలు దుకాణాల్లోకి దూసుకెళ్లకుండా ఏర్పాటు చేసిన ఈ రక్షణ కంచె తొలగింపులతో బలహీన పడుతోందని, దీన్ని మరింత పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పర్యవేక్షణకు వచ్చే ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టిసారించాలని వాహనదారులు కోరుతున్నారు.



జైహింద్ థియేటర్ సమీపంలో కంచె తొలగించారిలా..



గుళ్లపల్లి వద్ద..

మార్కెట్‌కు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

రేపల్లె పెద్ద కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలంటే వినియోగదారులు భయపడుతున్నారు. మార్కెట్‌లో పోగయ్యే వ్యర్థాలు సక్రమంగా తొలగించకపోవడంతో పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. పట్టణంలోని ఏడో వార్డులో ఉన్న ఈ మార్కెట్ వద్ద పాడైన కూరగాయలను కొందరు వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తాచెదారం పారబోస్తున్నారు. ఎన్నిసార్లు తొలగించినా వ్యర్థాలు నిల్వ ఉంటున్నాయి. కొద్ది రోజులుగా తరచూ కురుస్తున్న వర్షానికి ఆ ప్రాంతం చిత్తడిగా మారుతోంది. నీటిలో నానిన వ్యర్థాలు కుళ్లి, ఆహారం కోసం అక్కడకు చేరే పందులు వాటిని చిందరవందర చేయడంతో సమస్య మరింత జటిలంగా మారుతోంది. ఇలాగే వదిలేస్తే అంటువ్యాధులు విజృంభిస్తాయని వ్యాపారులు, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై శానిటరీ అధికారి రామచంద్రరావును సంప్రదించగా ఎప్పటికప్పుడు కార్మికులు వ్యర్థాల్ని ట్రాక్టరు ద్వారా తరలిస్తున్నారన్నారు. చిత్తడిగా మారిన ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వ్యర్థాలను చిందరవందర చేస్తున్న వరాహాలు

చిత్రీకరణకు పల్లె సీమలు అనుకూలం

నగరం, న్యూస్‌టుడే: సినిమా షూటింగ్‌లకు నగరం, రేపల్లె పరిసర ప్రాంతాలు చాలా అనుకూలంగా ఉన్నాయని దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. మండల కేంద్రం నగరంలోని డిగ్రీ కళాశాలను గ్రామంలోని దేవాలయాలను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం స్థానిక శ్రీ పద్మావతి సమేత శ్రీనివాసుని ఆలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను త్వరలో నూతన నటీనటులతో కొత్త సినిమా తీయనున్నట్లు ఆయన తెలిపారు. కళాశాలలో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తామన్నారు. అందుకు కళాశాల యాజమాన్యం తమకు అవకాశం కల్పించిందన్నారు. వీలైనంత త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తామన్నారు.


విశ్రాంత ఉద్యోగి ఇంట్లో దోపిడీ

4.5 సవర్ల బంగారం, రూ.20వేల నగదు అపహరణ

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగి ఇంట్లో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగుడు దోపిడీకి పాల్పడ్డాడు. పట్టణంలోని వింజమూరివారి తోటలో విశ్రాంత ఉద్యోగి సుద్దపల్లి వెంకటేశ్వర్లు, హేమలత దంపతులు నివసిస్తున్నారు. తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో ఇంట్లోకి చొరబడిన దుండగుడు నిద్రిస్తున్న 80 ఏళ్ల వృద్ధురాలు హేమలతను బెదిరించి మెడలోని 4.5 సవర్ల బంగారం గొలుసు, వెంకటేశ్వర్లు వద్ద రూ. 20వేల నగదు దోచుకున్నాడు. దీంతో వృద్ధ దంపతులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే డయల్ 100కు ఫోన్ చేసినా గంట తర్వాత పోలీసులు చేరుకున్నారని ఆ దంపతుల కుమారుడు గోపి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుంగిన దారిలో కష్టాలెన్నో!

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రింగు రోడ్డు నుంచి రైలుపేట వెళ్లే ప్రధాన రహదారి కొంత కుంగి రాళ్లు లేవడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహన చోదకులు కొన్ని నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతంలో తాగునీటి ప్రధాన పైపులైనుకు లీకు ఏర్పడడంతో ఇంజినీరింగ్ విభాగం అధికారులు గుంత తీయించి మరమ్మతు చేయించారు. పగలగొట్టిన సిమెంటు రోడ్డుపై మట్టి, ఇసుక, రాళ్లు పోసి చదును చేయించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై గుంతలు ఏర్పడి రాళ్లు బయటకు వచ్చాయి. దీంతో ఆటోలు, కార్లు, ద్విచక్రవాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రిళ్లు అదుపుతప్పి కిందపడితే గాయాలపాలవక తప్పదని ద్విచక్రవాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పగులగొట్టిన ప్రాంతంలో సిమెంటు రోడ్డు నిర్మించి వాహనచోదకులకు ఇబ్బందులు తొలగేలా చూడాలని కోరుతున్నారు. దీనిపై కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ కుంగి, రాళ్లు లేచిన ప్రాంతాన్ని తక్షణం పరిశీలించి తగు చర్యలు చేపడతామని తెలిపారు.



వరి పైరులో పాము పొడ బెడద

చెరుకుపల్లి, అమృతలూరు, మంత్రిపాలెం (నగరం), న్యూస్‌టుడే: అధిక వర్షాల కారణంగా నీట మునిగిన వరి పైరుకు తెగుళ్లు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రైతులు నిత్యం పైరును పరిశీలించి తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి టి.బాలాజీగంగాధర్ సూచించారు. వారం రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం, వర్షం పడుతున్న నేపథ్యంలో వరిపైరుకు ఎక్కువగా పాముపొడ తెగులు సోకే అవకాశం ఉంటుందన్నారు. ఈ తెగులు సోకితే ముందుగా ఆకులపై పాముపొడ వంటి మచ్చలు ఏర్పడి క్రమంగా పెరిగి అవి వెన్ను వరకు వ్యాపిస్తాయన్నారు. నివారణకు చర్యలు తీసుకోకుంటే పైరు ఎండిపోతుందన్నారు. తెగులు సోకిన వెంటనే లీటరు నీటికి 2 మి.లీల వాలిడామైసిన్ లేదా 2 మి.లీల ప్రాపికొనజోల్ మందులలో ఒక దానిని కలిపి ఎకరానికి 200 లీటర్ల ద్రావణాన్ని పిచికారీ చేయాలని ఆయన తెలిపారు. తెగులు సోకినపుడు నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికంగా తగ్గించాలన్నారు. వరిపైరులో అగ్గితెగులు బెడద కనిపిస్తోందని అమృతలూరు మండల వ్యవసాయ అధికారిణి లోకేశ్వరి అన్నారు. అమృతలూరు, పాంచాళవరం గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించి క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు. పాముపొడ నివారణకు ఎకరాకు 400మి.లీ హెక్సాకొనజోల్, అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120గ్రా మందులను నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. నగరం మండల పరిధిలోని అల్లపర్రు, మంత్రిపాలెం గ్రామాల్లో బుధవారం పొలంబడి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏవో రమేష్, సిబ్బంది రైతులతో కలసి క్షేత్రస్థాయిలో వరి చేలను పరిశీలించారు. చీడపీడలను గుర్తించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలని రైతులకు సూచించారు.

పల్లెల్ని ప్రగతి పథంలో నిలుపుతాం

బాపట్ల, కర్లపాలెం, రేపల్లె అర్బన్, వేమూరు, చుండూరు, కొల్లూరు, అమృతలూరు, భట్టిప్రోలు, తూర్పుపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించి ప్రగతి పథంలో నిలుపుతామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల మండల పరిధిలోని అప్పికట్ల, మర్రిపూడిలో పల్లె పండగలో భాగంగా ఉపాధి నిధులతో చేపడుతున్న సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఆయన బుధవారం భూమిపూజ చేశారు. జనసేన సమన్వయకర్త శివనారాయణ, సర్పంచులు గుత్తికొండ రజని, కొణతం అరుణ, డీఎల్‌డీవో సువార్తమ్మ, ఎంపీడీవో బాబూరావు, తెదేపా మండల అధ్యక్షుడు ముక్కామల శివ పాల్గొన్నారు. కర్లపాలెం మండలం యాజలి, దమ్మన్నవారిపాలెం, బుద్దాం గ్రామాల్లోనూ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు సుందరమ్మ పాల్గొన్నారు. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో రూ.10లక్షల వ్యయంతో సీసీ రహదారి అభివృద్ధి పనులకు తెదేపా నేత అనగాని శివప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. ఆరేపల్లె పంచాయతీ వాకావారిపాలెంలో అంతర్గత రహదారి అభివృద్ధికి రూ.15లక్షలు, రాజోలులో రూ.15లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ, నేతలు పుషడపు కుమారస్వామి, మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.



బాపట్ల: మర్రిపూడిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ



చెరుకుపల్లి: కార్యక్రమంలో శివప్రసాద్, చిత్రంలో కుమారస్వామి, భాస్కరరావు తదితరులు

రేపల్లె మండలం పెనుమూడి, చాట్రగడ్డ, కామరాజుగడ్డనార్త్ గ్రామాల్లో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు తెదేపా నాయకులు, అధికారులు శంకుస్థాపన చేశారు. సర్పంచులు దారం విజయ్, గంగాధర్, లక్ష్మీపార్వతి, ఎంపీడీవో శోభారాణి పాల్గొన్నారు. నిజాంపట్నం మండలం అడవులదీవిలో సిమెంటు రహదారి నిర్మాణానికి తెదేపా నాయులు మేకా రాజేష్‌ఖన్నా, శొంటి శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. ఎంపీడీవో నాగలక్ష్మి, సర్పంచి శొంటి శ్రీనివాసరావు, తెదేపా నాయకురాలు యేమినేని నాగలక్ష్మి పాల్గొన్నారు. వేమూరు మండలం పెనుమర్రులో రూ. 10 లక్షలు, కోడిపర్రులో రూ. 7లక్షలు, అబ్బనగూడవల్లిలో రూ. 10లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయా గ్రామాల సర్పంచులు కె. సుమతి, రాంబాబు, వేమూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు విజయబాబు, తెదేపా నాయకుడు వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. చుండూరు మండలం వేటపాలెంలో రూ. 20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి ఎం.దాసు, తెదేపా నాయకులు రావిపాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. కొల్లూరు మండలం చిలుమూరు, ఈపూరులో ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల చొప్పున అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎంపీడీవో నరసింహారావు శంకుస్థాపన చేశారు. సర్పంచులు కోట నరేష్, మంచాల వసుంధర పాల్గొన్నారు. అమృతలూరు మండలం ఇంటూరు గ్రామంలో రూ.25లక్షలతో పక్కా రహదారి నిర్మాణానికి ఎంపీడీవో శేషమాంబ భూమి పూజ చేశారు. భట్టిప్రోలు మండలం ఆళ్లమూడి, పల్లెకోనలో రూ.15 లక్షల చొప్పున నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ దావూరి వెంకటలలితకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, సర్పంచులు రాంబాబు, రాజమ్మ పాల్గొన్నారు.



నిజాంపట్నం: జల దిగ్బంధంలో దిండి మెట్ట భూములు



నిజాంపట్నం: వర్షంతో నీట మునిగిన రహదారి

ముంపులో లోతట్టు ప్రాంతాలు

కాలనీల్లో నీరు నిలిచి ప్రజల అవస్థలు

బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు జిల్లా కేంద్రం బాపట్లలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీల్లో ఇళ్ల చుట్టూ నీరు చేరి స్థానికులు అవస్థలు పడుతున్నారు. బాపట్లలో ఉదయం, మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు కవాతు మైదానం జలమయమైంది. 216ఏ జాతీయ రహదారి దెబ్బతిని గోతులు పడి రాకపోకలు సాగించటానికి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. డ్రైవర్స్‌కాలనీ, రాజీవ్‌గాంధీ కాలనీ, త్యాగరాయనగర్, విజయలక్ష్మీపురం, ప్యాడిసన్‌పేట, బేతనీకాలనీ, శారదాపురికాలనీ, వెన్నెలకంటినగర్‌లో పల్లపు ప్రాంతాల్లో నీరు చేరింది. పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో రహదారులు చిత్తడిగా మారాయి. రోడ్లు మరింత దెబ్బతిన్నాయి. ముత్తాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కనకాద్రినగర్, తీర గ్రామాలు రామ్‌నగర్, ఆదర్శనగర్ ముంపు బారినపడ్డాయి. కర్లపాలెం పంచాయతీ దండుబాట రోడ్డులో ఇళ్ల మధ్య నీరు నిలవడంతో పంచాయతీ సిబ్బంది సైడు కాలువ తీసి నీరు బయటకు పంపారు. కొత్తనందాయపాలెం, నల్లమోతువారిపాలెంలో బీర తోటలు ముంపునకు గురయ్యాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాంపట్నం మండల కేంద్రంలో మొగదారమ్మ కాలనీతో పాటు పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. విరామం లేకుండా వర్షం పడడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. దిండి ప్రాంతంలో మెట్ట, వేరుసెనగ సాగు చేసిన భూములు జలమయమయ్యాయి.



కర్లపాలెం: కొత్తనందాయపాలెంలో నీట మునిగిన బీరతోట

ఇంజిన్లతో నీటిని తోడాలని ఆదేశం

బాపట్ల: పట్టణంలో ముంపు బారినపడిన 5, 11 వార్డుల్లో ఇందిరానగర్, వెలగావారి వీధిలో పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి బుధవారం రాత్రి పర్యటించారు. ఇళ్ల చుట్టూ, రహదారిపై నిలిచిన నీటిని డీజిల్, కరెంటు ఇంజిన్ల ద్వారా తోడి బయటకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వార్డుల్లో తలెత్తిన ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



బాపట్ల: రాజీవ్‌గాంధీ కాలనీ ఎస్టీ కాలనీలో ఇళ్ల చుట్టూ చేరిన నీరు



బాపట్ల: జలమయమైన పోలీసు కవాతు మైదానం



బాపట్ల: డ్రైవర్స్ కాలనీలో పరిస్థితి ఇలా..

ఈనాడు కథనాలకు స్పందన

రోడ్డుపై నీరు తొలగింపు

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలో పేటేరు ఇందిర కాలనీ ప్రధాన రోడ్డుపై వర్షం నీరు నిలిచి రాకపోకలు సాగించేందుకు స్థానికులు అసౌకర్యానికి గురయ్యారు. ఈ విషయమై 'అకాల వర్షం..ఎంతటి కష్టం' శీర్షికన ఈనెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు స్పందించారు. కాలనీ రహదారికి రెండువైపులా మురుగు కాల్వలో కార్మికులతో పూడిక తీయించి రోడ్డుపై నిలిచిన నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

శ్మశానవాటికల శుభ్రతకు చర్యలు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో మల్లికార్జున బృందావనం కాలనీ, డ్రైవర్స్ కాలనీల్లో శ్మశాన వాటికల్లో సరైన సదుపాయాలు లేక అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ఈనెల 16న 'చివరి మజిలీకి చింతే' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పురపాలక సంఘం అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సిబ్బందితో కలిసి మల్లికార్జున బృందావనం కాలనీలోని శ్మశాన వాటికను బుధవారం పరిశీలించారు. వాటిలో ముళ్లచెట్లు, చెత్తాచెదారం తొలగించటంతో పాటు నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. వెంటనే పనులు ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు.

మురుగు నీటిని మళ్లించారు

నిజాంపట్నం, న్యూస్‌టుడే : ఎడతెరిపి లేకుండా వానలు పడడంతో మండల కేంద్రంలోని పలు కాలనీలు ముంపునకు గురి కావడంతో అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆయా కాలనీలకు పొక్లెయినర్ పంపి నీటి మళ్లింపునకు తగు చర్యలు చేపట్టారు. మొగదారమ్మ కాలనీ గురించి ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పురపాలక ఉన్నత పాఠశాల మైదానం పరిశీలన

బాపట్ల: దీపావళి టపాసుల దుకాణాల ఏర్పాటు కోసం పురపాలక ఉన్నత పాఠశాల మైదానాన్ని పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, అగ్నిమాపక శాఖాధికారి వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేయటానికి అనువైనదని గుర్తించారు. 32 నుంచి 35 దుకాణాల వరకు ఏర్పాటు చేసే అవకాశం ఉందని నివేదిక రూపొందించారు.

తల్లడిల్లుతున్న తీరం రైతులు

నగరం, న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తులతో తీరం రైతులు తల్లడిల్లుతున్నారు. ఆగస్టులో ప్రారంభమైన భారీ వానలు నేటికీ వెంటాడుతున్నాయి. ఖరీఫ్ ఆరంభం నుంచి రెండు మూడు పర్యాయాలు నాట్లు వేసినా మునిగిపోయాయి. ఒకే పంట సీజన్‌లో ఈ పరిస్థితి ఎన్నడూ చూడలేదంటున్నారు అన్నదాతలు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)
వేమూరు బ్రాంచ్, బాపట్ల జిల్లా. ఫోన్:9390478368

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారునగలను ది.25-10-2024, శుక్రవారం మధ్యాహ్నం 3-00 గం॥లకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.25-10-2024 మధ్యాహ్నం 1-00 గం॥లలోపు రూ.10,000/- ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
1	706830100137170	కొండిశెట్టి కోదండరామయ్య, తండ్రి : కోటి నాగయ్య, నివాసం: అబ్బనగూడవల్లి, వేమూరు మండలం, బాపట్ల జిల్లా.	34.8
2	706830100148361	చింతల వెంకటేశ్వరరావు, తండ్రి : వెంకయ్య,4-134, కొత్తపాలెం, చావలి, వేమూరు మండలం, బాపట్ల జిల్లా.	17.8

(1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. (2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి, మొత్తంపై 3% జియస్‌టి అదనంగా చెల్లించి నగలను స్వంత భాధ్యత వహించి పొందవలెను. (3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యతవహించజాలదు. (4) వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా వారి కెవైసి ఒరిజినల్ చూపించుటతో పాటు జిరాక్స్ కాపీ, సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలుచేయుట తప్పనిసరి. గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంక్‌వారు భాద్యులు కారు.

తేది : 16-10-2024, ప్రదేశం : వేమూరు — చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వేమూరు బ్రాంచి, బాపట్ల జిల్లా.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

సేంద్రియ ఉత్పత్తుల కొనుగోలు

వేటపాలెం, న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను విజయవాడకు చెందిన భూమి ఆర్గానిక్స్ సంస్థ కొనుగోలు చేస్తోందని ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం వాణిశ్రీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశాయిపేట, వేటపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో ప్రకృతి వ్యవసాయంలో కషాయం కాసే విధానంపై ఆమె బుధవారం అవగాహన కల్పించారు. హైబ్రిడ్ కూరగాయల పథకం ద్వారా హెక్టారుకు రూ.20 వేలు, ఏఐపీ ఫ్లవర్స్‌కి రూ.16 వేలు చొప్పున రాయితీ ఇస్తారని చెప్పారు. వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథం, ఉద్యాన అధికారి అలేఖ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు కావ్య, సెరీనా రాజ్ ఉన్నారు.

మద్యం దుకాణాలు వద్దని ఆందోళన

వేటపాలెం, న్యూస్‌టుడే: జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దని స్థానికులు ఆందోళనకు దిగారు. ఈఘటన వేటపాలెంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఒరుగంటి రెడ్డివీధి నుంచి పాత ఆయిల్ మిల్లుకు వెళ్లేదారిలో కొత్తగా మంజూరైన మద్యం దుకాణం పెట్టడానికి నిర్వాహకులు సన్నాహాలు చేయడంతో పెట్టవద్దని ఆప్రాంత ప్రజలు ఆందోళనకు దిగారు. విషయం తెలియడంతో ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ పి.పార్వతి ఆందోళనకారులతో చరవాణిలో మాట్లాడారు. నివాసప్రాంతం అంటేన్నే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో స్థానికులు ఆందోళన విరమించారు. అలాగే ఇస్లాంపేటలోనూ దుకాణం పెట్టొద్దని స్థానికులు ఆందోళన చేశారు.

గుండ్లకమ్మలోకి ఏడువేల క్యూసెక్కుల నీరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో గుండ్లకమ్మ నదిలో మూడురోజులుగా వరదనీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గుండ్లకమ్మ జలాశయం అధికారులు అందించిన లెక్కల ప్రకారం మూడురోజుల నుంచి రోజుకు ఏడువేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా ఉందన్నారు. వర్షం ప్రభావంతో గుండ్లకమ్మ వంతెన, భవానీ కూడలి వద్ద గోతులు ఏర్పడ్డాయి. తాత్కాలిక మరమ్మతులు నిర్వహించినప్పటికీ అధిక వర్షాల కారణంగా అవి తిరిగి యథాస్థితికి చేరాయి. శాశ్వత మరమ్మతులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

-అద్దంకి, న్యూస్‌టుడే



నదిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నీరు

సంద్రం చెంత సిబ్బంది పర్యవేక్షణ

చినగంజాం: వాయుగుండం నేపథ్యంలో సముద్రం వద్దకు మత్స్యకారులతో పాటు ఇతరులెవరూ రాకుండా రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయిస్తున్నట్లు తహసీల్దార్ జె.ప్రభాకరరావు తెలిపారు. మోటుపల్లి, చినగంజాం పల్లెపాలెం, పెదగంజాం పల్లెపాలెం, కాటంవారిపాలెం, కోడూరివారిపాలెం రేవుల వద్ద ప్రత్యేక జట్లను 24 గంటల పాటు ఉండేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఎవరూ సముద్రం వద్దకు రావద్దన్నారు. వర్షాలు తగ్గేవరకు ప్రజలు, గంగపుత్రులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

పొంగిన వాగులు.. రాకపోకలకు ఇబ్బందులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు పరిసర ప్రాంతాల్లో బుధవారం వాగులు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగింది. వంకాయలపాడు సమీపంలోని కప్పలవాగు డైవర్షన్‌లోకి వరదనీరు ప్రవేశించి, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పోలీసులు కాపలా ఉండి రాకపోకలను నియంత్రించి ప్రమాదాలు జరగకుండా రక్షణ కల్పించారు. దుద్దుకూరు సమీపంలోని చిన్నవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో ఓవైపు ట్రాక్టరు అడ్డుపెట్టి రాకపోకలు నిలిపివేశారు. నాగండ్ల దగ్గర నక్కవాగు, దుద్దుకూరు సమీపంలోని చిన్నవాగుల్లో స్వల్పంగా వరదనీరు చేరింది. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. పొగనారుమళ్లు, వెదబెట్టిన మిరప తోటలు దెబ్బతిన్నాయి. వాగుల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో నీరు నిలిచి ఉంది.



దుద్దుకూరు చిన్నవాగు

వర్ష ప్రభావం.. దెబ్బతిన్న పంటలు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పొగాకు, మినుము, కూరగాయల పంటలు కొంతమేర దెబ్బతిన్నాయి. దైవాలరావూరు, పి.గుడిపాడు, రావినూతల, తమ్మవరం గ్రామాల్లో సాగు చేసిన మినుము చేలలో నీరు నిలిచి పంట దెబ్బతింది. పి.గుడిపాడులో గోరు చిక్కుడు తోటలు నేలవాలాయి. వంగ, దొండ, సొర, పొట్లకాయ సాగు చేస్తున్న పొలాల్లో నీరు నిలిచింది. ప్రస్తుతానికి ఇబ్బంది లేదని.. మరో రెండు రోజులు ఈ విధంగానే వర్షం పడితే పంటలు దెబ్బతింటాయని రైతులు తెలిపారు. పొగాకు ఇప్పుడే చిన్న మొక్కల దశలో ఉంది. పల్లపు ప్రదేశంలో పొగాకు సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారి పొలాల్లో వర్షం నీరు ఎక్కువగా నిలవడంతో మొక్కలు పాడైపోయే అవకాశం ఉందని తెలిపారు. నీటిని బయటకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



కొరిశపాడు సమీపంలో పొగాకు చేలో నిలిచిన నీటిని బయటకు వెళ్లేందుకు కాలువ తీస్తున్న రైతులు



పి.గుడిపాడులో రంగు మారిన మినప

పొలాలు జలమయం.. విస్తరణ శాపం

పర్చూరు, కారంచేడు(మార్టూరు), మార్టూరు, న్యూస్‌టుడే:

తీరప్రాంతాన్ని అనుసంధానం చేసేలా జరుగుతున్న వాడరేవు- పిడుగురాళ్ల జాతీయ రహదారి విస్తరణ పనులు అన్నదాతలకు శాపంగా మారాయి. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు పారే మార్గంలేక అన్నంబొట్లవారిపాలెం-పర్చూరు- కారంచేడు మార్గంలోని పంట భూములు జలమయమై సంద్రాన్ని తలపిస్తున్నాయి. ఏవైపు చూసినా పొలాలు కనుచూపుమేర నీటితో నిండి తటాకాలుగా మారడంతో సాగు ప్రశ్నార్థకంగా మారిందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో కొద్దినెలలుగా విస్తరణ పనులు ఊపందుకున్నాయి. గతం నుంచి వరద నీరు, వృథానీరు వెళ్లేందుకు అనుసంధానంగా ఉన్న కాలువనూ విస్తరణలో పూడ్చి, రెండు వరుసల రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో ఎగువ నుంచి వరదనీరు పారే వీలులేక రైతులు, ప్రజలు అల్లాడుతున్నారు. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థను రూపొందించకుండా హైవే నిర్మాణ పనులు చేపట్టడంతో ఈ దుస్థితి నెలకొందని వారంతా ఆరోపిస్తున్నారు. గత ఏడాది డిసెంబరులో సంభవించిన తుపాను ప్రభావంతో వేలాది ఎకరాల పంట చేతికందే సమయంలో కోల్పోయామని, ప్రస్తుత వర్షాలతో నీటితో నిండిన పైర్లను సాగుచేసే పరిస్థితి కనిపించడంలేదని తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు హైవే విస్తరణలో పంట పొలాలు మునిగిపోకుండా వరదనీరు ప్రవహించేలా డ్రైనేజీ వ్యవస్థను రూపొందించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.



కారంచేడు సమీపంలోని పొలాలను ముంచెత్తిన వరద నీరు



తిమ్మరాజుపాలెంలో చేలు ఇలా..

అన్నంబొట్లవారిపాలెం నుంచి పర్చూరు, కారంచేడు వరకు సుమారు 32 కిలోమీటర్ల నిడివిమేర వాడరేవు- పిడుగురాళ్ల హైవే విస్తరించి ఉంది. దీనికి ఇరువైపులా బ్రిటీష్ కాలం నుంచి భారీ కాలువలు వరద నీరు ప్రవహించేందుకు అనువుగా ఉన్నాయి. హైవే విస్తరణలో భాగంగా అన్నంబొట్లవారిపాలెం నుంచి తిమ్మరాజుపాలెం వరకు పాత బీటీ రోడ్డుకు దక్షిణ భాగాన ఉన్న వరద నీటి కాలువను చదునుచేసి గ్రావెల్, వెట్‌మిక్స్ వంటి మిశ్రమాలతో ఆధునిక రోడ్డుగా మలుస్తున్నారు. అంతేకాక నాగులపాలెం నుంచి కారంచేడు వరకు ఉన్న కాలువను పూడ్చివేసి గ్రావెల్ రోడ్డు నిర్మించారు. దీంతో వానలు అధికంగా కురిస్తే చాలు పొలాల్లోని నీరు బయటకు వెళ్లక నిలిచిపోతుంది. ఇది 20-30 రోజులపాటు ఉండటం వల్ల వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకంగా మారుతోందని ఆవేదన చెందుతున్నారు.

కాలువలు ఏర్పాటు చేయాలి: ఎం.వెంకటసుబ్బయ్య, పర్చూరు



హైవే విస్తరణ పనులు రైతులకు శాపంగా మారాయి. రబీ అదునులో పొలాలను నీరు ముంచెత్తడంతో పైరు విత్తడం ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల నిర్వాకం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తోంది. పూర్వకాలం నుంచి ఉన్న కాలువను పూడ్చివేసి రోడ్డుగా అభివృద్ధి చేస్తే పొలాల్లోని వరద నీరు ఎలా బయటకు ప్రవహిస్తుందనే కనీస ఆలోచనను గాలికి వదిలేశారు. తద్వారా నాగులపాలెం, కారంచేడు, తిమ్మరాజుపాలెం, అన్నంబొట్లవారిపాలెం, పర్చూరు, బోడవాడ ప్రాంత రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేలాది ఎకరాల రబీ సాగు ప్రశ్నార్థకంగా మారనుంది.

మంత్రి ఆదేశాలతో నాచు తొలగింపు

కొప్పరం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో ఎన్నెస్పీ కొప్పరం మేజరు కాలువలో బుధవారం నాచు తీసే పనులు చేపట్టారు. ఎన్నెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగర్ జలాలు అందకపోవడంపై రైతులు ఆందోళనలో ఉన్న తరుణంలో పది రోజుల క్రితం మంత్రి అద్దంకి బ్రాంచి కాలువపై పర్యటించారు. కాలువలో నాచు ఉండటం వల్ల దిగువకు నీరు సరఫరా కాకపోవడంపై మంత్రి స్పందించారు. పూర్తి స్థాయిలో కాలువల్లో నాచు తీత పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో నాచుతీత పనులు మొదలయ్యాయి.



కొప్పరం మేజరులో నాచు తీస్తున్న పొక్లెయిన్

వైభవంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

యద్దనపూడి, న్యూస్‌టుడే: యద్దనపూడిలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వేదపండితుల నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠింపజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామస్థులు, బంధువులు సమీప ప్రాంత భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు.

మంచి ఆహారంతోనే ఆరోగ్యకర జీవితం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన జీవితం మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల సాధ్యపడుతుందని బాపట్ల ఆహార భద్రతా అధికారి ప్రభాకరరావు పేర్కొన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాలలో బుధవారం వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాపారులు వినియోగదారులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు మాత్రమే విక్రయించాలన్నారు. ఆహార భద్రతాధికారులు దేవరాజు, ప్రవీణ్‌కుమార్, వినియోగదారుల సమాచార శాఖ కన్వీనరు ఇమ్మానియేల్ ఉన్నారు.

పూలు, కూరగాయల సాగుకు ప్రోత్సాహం

నాగులపాడు(అద్దంకి), న్యూస్‌టుడే: ఉద్యాన శాఖ ద్వారా పూలు, కూరగాయల సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తోందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖాధికారి ఎస్.దీప్తి అన్నారు. మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడులో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో కె.వెంకటకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

★ బల్లికురవ మండలం వైదన, కొమ్మినేనివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఏవో ఎస్‌వీపీ.కుమారి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ★ జే పంగులూరు మండలం చందలూరులో జరిగిన గ్రామసభలో ఏవో డి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కారంచేడు(మార్టూరు), న్యూస్‌టుడే: రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని పర్చూరు ఏడీఏ మోహనరావు కోరారు. బుధవారం కారంచేడులో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో సుధీర్‌బాబు పాల్గొన్నారు.

పావులూరులో నేత్రదానం

పావులూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. పావులూరుకు చెందిన దర్శి ద్రాక్షాయణి(85) బుధవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి సిబ్బంది పిలిపించి, మృతురాలి కార్నియాలను సేకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

★ ఒరుగంటిరెడ్డి వీధి నుంచి కూరగాయల మార్కెట్ వరకు నిర్మించిన మురుగు కాలువలో చెత్తా చెదారం కొద్దిపాటి వర్షం పడినా రోడ్డుపైకి చేరుతోంది. దీంతో దుర్వాసన రావడంతో పాటు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. అధికారులు పట్టించుకోవడంలేదు. **- శ్రీనివాసరావు, స్థానికుడు**

★ వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇబ్బంది లేకుండా చూస్తా. **- మోహన రంగారావు, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం**

వేటపాలెం, న్యూస్‌టుడే

రామ్‌నగర్.. అభివృద్ధి జాడేది

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: అద్దంకి పురపాలక సంఘంలో రామ్‌నగర్ ఏర్పడి 60 సంవత్సరాలైంది. అయినప్పటికీ పాలకుల చల్లనిచూపు లేకుండా పోవటంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. గృహ, కుళాయి, గ్రంథాలయ పన్నులు సకాలంలో చెల్లించే స్థానికులు నేటికీ మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసిందంటే ఇళ్లలోని వరండా వరకు వర్షపు నీరు నిలిచి ఉంటుంది. మురుగునీటి పారుదల లేకుండా పోయింది. విశేషమేమిటంటే రామ్‌నగర్‌లోని గృహాల వెంబడి ఎన్నెస్పీ కాలువ ప్రవహిస్తోంది. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఈ కాలువలో నీటిని పంటల సాగుకు ఉపయోగించేవారని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం దీనిలోకి ఇళ్లలోని వాడుక నీరు వస్తోంది. అలాగే రహదారుల మధ్యలో విద్యుత్తు స్తంభాలున్నాయి. వీటివల్ల వాహనాల రాకపోకలు సాగించడం కష్టంగా మారింది.



అంతర్గత రహదారి వెంబడి కనిపించని పక్కా కాలువలు

నాలుగు వార్డుల్లో విస్తరించి..

పట్టణంలోని 5, 6, 9, 10 వార్డుల్లో రామ్‌నగర్ ప్రాంతం విస్తరించింది. బహుళ అంతస్థు భవనాలు, తపాలా కార్యాలయం ఇందులోనే ఉన్నాయి. సామాజిక వర్గాల సమతూకంలో రామ్‌నగర్ ఏర్పడింది. పూర్వపు గ్రామ పంచాయతీ నుంచి నేటి పురపాలక సంఘం వరకు ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన వారి మాటల్ని పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. భారీ రక్షిత మంచినీటి పథకం పైపులైన్ కోసం తవ్విన సిమెంటు రహదారుల్ని అలాగే వదిలేశారు. పెద్ద సిమెంటు రాళ్లు మురుగునీటికి అడ్డుపడటంతో దుర్వాసన వస్తూ పేరుకుపోతున్నాయి. పేరుకే రామ్‌నగర్.. సమస్యలన్నీ ఇక్కడే ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు: దొప్పలపూడి రామయ్య, స్థానికుడు



సైడు కాలువలు పూర్తిస్థాయిలో లేవు. మంచినీటి పైపులైన్ కారణంగా తవ్వేసిన చోట పెద్ద రాళ్లు మురుగునీటి పారుదలకు అడ్డుపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు రోడ్డు మధ్యలోనే ఉండి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఎన్నిసార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లినా రామ్‌నగర్ అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు.

పాలకులు, అధికారుల వివక్ష: రావువారి పార్వతి, న్యాయవాది, రామ్‌నగర్



రామ్‌నగర్‌పై అటు పాలకులు, ఇటు అధికారులు వివక్ష చూపుతున్నారు. దశాబ్దకాలం క్రితం సిమెంటురోడ్లు వేశారు. నేటికీ సైడు కాలువలు నిర్మించలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు విస్మరిస్తున్నారు. అవసరం లేని చోట సిమెంటు కాలువలు నిర్మిస్తున్నారు. 60 సంవత్సరాల క్రితం ఏర్పడిన రామ్‌నగర్ అభివృద్ధి ఎవరికీ పట్టడం లేదు. సాగర్ కాలువలో దట్టంగా చెట్లు పెరిగాయి. వాటినీ తొలగించడం లేదు.

ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ నారాయణ

చీరాల, న్యూస్‌టుడే: సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బుధవారం చీరాల వచ్చారు. స్థానిక శాసనసభ్యుడు ఎంఎం కొండయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేతో గతంలో ఉన్న పరిచయాలను నారాయణ గుర్తు చేసుకున్నారు. ఇద్దరి మధ్య ఉన్న స్నేహ బంధాన్ని, ప్రజాసమస్యలపై కలసి పనిచేసిన విషయాన్ని మననం చేసుకున్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలపై చర్చించినట్లు తెలిసింది. ఎమ్మెల్యేతో గతంలో ఉన్న పరిచయం నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిశారని, ఇందులో ఎటువంటి ప్రాధాన్యం లేదని తెదేపా నాయకులు తెలిపారు.



ఎమ్మెల్యే కొండయ్యతో మాట్లాడుతున్న నారాయణ తదితరులు



పేదల పెన్నిధి వంగవీటి రంగా



విగ్రహ భూమి పూజలో ఎమ్మెల్యే ఏలూరి

సోపిరాల (చినగంజాం): ప్రజల హృదయాల్లో దివంగత కాపు నేత వంగవీటి రంగా చెరగని ముద్రవేసి, పేదల పెన్నిధిగా నిలిచారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొనియాడారు. సోపిరాల గ్రామస్థుల సహకారంతో గ్రామ సెంటర్‌లో రూ.25 లక్షల వ్యయంతో రంగా కాంస్య విగ్రహం, బస్‌షెల్టర్ నిర్మాణాలకు బుధవారం ఏలూరి భూమిపూజ చేశారు. తొలుత సోపిరాల గ్రామ పెద్ద డాక్టర్ టీఎస్‌ఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను శాలువా, పట్టు వస్త్రాలతో సత్కరించారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయకుమార్, సోపిరాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

23 దుకాణాలు.. ఆరు మాత్రమే ప్రారంభం

అద్దంకి: అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని కొన్ని ప్రైవేటు మద్యం దుకాణాలు బుధవారం ప్రారంభం కాలేదు. మంగళవారంతో ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతపడ్డాయి. నియోజకవర్గం పరిధిలో మొత్తం 23 దుకాణాలు ఉండగా ఆరు మాత్రమే ప్రారంభమయ్యాయి. దక్కించుకున్న వ్యాపారులు ఎక్కడ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఆలస్యమైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎక్సైజ్ ఎస్సై హర్షవర్ధన్ రెడ్డిని వివరణ కోరగా అన్ని రకాల అనుమతులు ఇచ్చామని, వ్యాపారులదే ఆలస్యం అన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

వేటపాలెం: ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని డాక్టరు దివి పవన్ చక్రవర్తి పేర్కొన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీ పాఠశాల (నాయునిపల్లి పడమర)లో బుధవారం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రత్తి వెంకట సుబ్బారావు, రవి కుమారి, గిరిజాకుమారి, స్వరూపరాణి న్నారు.

జడ్పీటీసీ మాజీ సభ్యుడి సతీమణి మృతి

వెల్లలచెరువు (సంతమాగులూరు): సంతమాగులూరు జడ్పీటీసీ మాజీ సభ్యుడు, తెదేపా మండల నాయకుడు చింతా రామారావు సతీమణి శ్రీదేవి (56) బుధవారం ఆకస్మికంగా మృతిచెందారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్యలు, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పల్లె పండగతో అభివృద్ధి బాటలు

చీరాల, చినగంజాం, ఇంకొల్లు, సంతమాగులూరు, అద్దంకి, జే పంగులూరు, మేదరమెట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పల్లెలన్నీ ప్రగతి పథంలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. పల్లె పండగలో భాగంగా బుధవారం రాత్రి వేటపాలెంలో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

★ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో అభివృద్ధి పండగలా జరుగుతోందని శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రూ.కోటితో చినగంజాం పరిధిలో ఏడు అంతర్గత సిమెంటు రోడ్ల నిర్మాణాలకు సంబంధించి సోపిరాలలో ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద భూమి పూజను ఎమ్మెల్యే బుధవారం చేశారు. ఏలూరి మాట్లాడుతూ .. పల్లెపండగతో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు. అధికారులు విజయలక్ష్మి, హరే రామకృష్ణ, ఎ.శ్రీనివాసమూర్తి, జె.ప్రభాకరరావు, రామచంద్రుడు, లక్ష్మీదేవి, సర్పంచి రాయని ఆత్మారావు, ఉప సర్పంచి చెరుకూరి రాఘవయ్య, తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య పాల్గొన్నారు.

★ ఇంకొల్లు మండలం పావులూరు, నక్కలపాలెం గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గుంజి వెంకట్రావు, సర్పంచులు పాల్గొన్నారు.

★ సంతమాగులూరు మండలం కొప్పరంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు రవిబాబు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



గుంటుపల్లిలో.. భూమిపూజలో అధికారులు ప్రజాప్రతినిధులు

★ అద్దంకి మండలం పేరాయపాలెం, కుంకుబాడు, కొటికలపూడిల్లో జరిగిన కార్యక్రమాల్లో గ్రామపెద్దలు పాల్గొన్నారు. బల్లికురవ మండలం గుంటుపల్లి, వల్లాపల్లి, వి.కొప్పెరపాడు గ్రామాల్లో నిర్వహించారు. జే పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెం, ముప్పవరం, కొండమూరు గ్రామాల్లో రహదారులకు, గోకులం భవనాలకు శంకుస్థాపన చేశారు.

★ కొరిశపాడు మండలం కొరిశపాడులో రూ.30 లక్షలు, రావినూతలలో రూ.40 లక్షలు, కుర్రవానిపాలెంలో రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు.

ఆటోలో ప్రయాణికుల వస్తువుల చోరీ

గుంటూరు నేరవార్తలు : ఆటోలో ప్రయాణికుడి వస్తువులు చోరీ చేసిన ఘటనపై కొత్తపేట పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సంతమాగులూరుకు చెందిన రాములు అనారోగ్యం నేపథ్యంలో బుధవారం భార్య, మనవడితో కలసి గుంటూరు కొత్తపేటలోని ఓ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. ఆ తర్వాత బస్టాండ్‌కు వెళ్లడానికి ముగ్గురు ఆటో ఎక్కారు. అప్పటికే అందులో చోదకుడి సీటు పక్కన ఒకరు, వెనక మరొకరు ఉన్నారు. ఆటో బోసుబొమ్మ కూడలికి రాగానే డ్రైవర్ ఆటో టైర్లలో గాలి తగ్గిందని వేరే ఆటో ఎక్కి వెళ్లాలంటూ వారిని దించేసి వేగంగా వెళ్లిపోయారు. తర్వాత రాములు తన జేబు చూసుకుంటే పర్సు కనిపించక పోవడంతో నిర్ఘాంతపోయారు. ఆ పర్సులో తన భార్యకు చెందిన మూడున్నర సవర్ల బంగారపు గొలుసు, రూ.3,500 నగదు ఉన్నాయని ఆటోలో ఉన్న వాళ్లు చోరీ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

చీరాల: పాపాయిపాలేనికి చెందిన వైకాపా నాయకుడు శ్రీనివాసరావు మృతిపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని మాజీ మంత్రి పాలేటి రామారావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడారు. మృతుడు కొన్ని నెలల క్రితం బచ్చులవారిపాలెంలో ఇసుక దిబ్బలు ఉన్న పొలాలు కొనుగోలు చేశారని, దీనిపై వివాదం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్పీ జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

చిలకలూరిపేట: మార్టూరు మండలం రాజుపాలేనికి చెందిన గణేష్‌బాబు చిలకలూరిపేట మండలం తాతపూడి సమీపంలో సెల్‌ఫోన్ పోయినట్లు మంగళవారం ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ స్పందించి బాధితుడి చరవాణి రికవరీ చేసి అందించారు.



(c) eenadu